PDF Compressor Pro

శ్రీ

# వాసుదేవ నామశతకము

## (శ్రీ కృష్ణాష్టోత్తర శతనామసంయుతము)

గురుజాడ రాఘవశర్మ
ప్రణీతము

పబ్లిషర్సు :

యం. శేషాచలం అండ్ కో.,

మచిలీపట్టణము

PDF Compressor Pro

బృందావన ప్రసూనము-2

# శ్రీ ముకుందమాల

(శ్రీ కులశేఖర విరచితము)

ఆంధ్రానువాదము

రు 0—1[illegible]—0

PDF Compressor Pro

బృందావన ప్రసూనములు — ౧

శ్రీ శివాయ గురవే నమః

# శ్రీ వాసుదేవనామ శతకము

( శ్రీ కృష్ణాష్టోత్తర శతనామ సంయుతము )



గురుజాడ రాఘవశర్మ

ప్రణీతము.

PDF Compressor Pro

సర్వస్వామ్య సంకలితము.

వెల రు. 0—8—0

శ్రీయువ చైత్రమునఁ బూర్తి చేయఁబడి,
శ్రీ పార్థివ
శ్రీకృష్ణ జయంతినిఁ బ్రకటింపఁ బడినది.

పబ్లిషర్సు :
యస్. శేషాచలం అండ్ కో., మచిలీపట్నం.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె — 1945
మొదటి కూర్పు 500 ప్రతులు.

PDF Compressor Pro

# ప్రార్థన

"శతకం బొక్కటి గూర్ప నెంచితి దయా
స్వాంతుండవై పల్కఁజే
సితివా! నీకును బేరు, దానఫలమున్
జేకూరు నాకింక, సం
చిత భక్తిన్ బఠియింప నబ్బును జయశ్రీ
జన్మమున్ జెందు, ధ
న్యత, పూజించెద నామమంజరులఁ
గృష్ణా! వాసుదేవప్రభూ!"

పదియేండ్లాయెఁగదయ్య, నీవిదియు నన్
బల్కించి, యీ నాఁటికి
య్యది నీపేర జగాన, వెల్వడఁగ జేయం
గల్గితీవంచు నెం
చెద, నీచేతకుఁ దృప్తిఁజెందెద
భవచ్చిత్తమ్ము, నాభాగ్య, మె
య్యది, నీగీచిన గీటు దాఁటునిలఁ
గృష్ణా! వాసుదేవ ప్రభూ.

PDF Compressor Pro



స్తుతిసేయందగు ప్రాజ్ఞకోటికి నమస్సుల్
 జేసెదన్, నీ సదా
శ్రితవాత్సల్యము, దివ్య పూజ్య
 విబుధాశీర్వాదమున్ గూడి, సం
తత మాధుర్య సుధాప్రవాహ
 కవితాధారా ప్రసాదమ్ము, లు
న్నతిఁ జేకూర్పునుఁగాక, నా కెపుడుఁ
 గృష్ణా ! వాసుదేవప్రభూ.

ఇట్లు విధేయుడు,
గురుజాడ వీరరాఘవశర్మ.

PDF Compressor Pro

# ఆశీస్సులు

శివాయగురవే నమః

శ్రీగురుజాడ వీరరాఘవశర్మగారు రచియించిన వాసుదేవ నామశతకము నామూలాగ్రము పరికించితిని. ఇదిమిక్కిలి ప్రశంసాపాత్రము.

శారదా కృపాకటాక్షమున సహజమై యలవడిన కవితాధారను, భగవదర్పితము గావించుటయే పరమ ధర్మముగా నెంచుకొన్న శర్మగారి సత్త్వశుద్ధియు, నాధ్యాత్మిక దృష్టియు, హెచ్చుగా మెచ్చుకొనఁదగినవి. అయ్యవి పుణ్యవాసనా లభ్యములు. శర్మగారి భక్తితత్త్వరత, యసాధారణము. అది వీరి కవితా ప్రసంగములందును, నితర ప్రవృత్తులందును నడుగడుగునను గోచరించుచునే యుండును. ఆంధ్రకవీంద్రులలోఁ బోతరాజు సుధీవరు నెడ వీరికి గురుభావన నెలకొల్పినది యాభక్తి మార్గమే.

"భాగవతమె వేదపరమార్థదము నాకు
భాగవతులె నాకుఁ బరమగురులు
భాగవతపువేల్పు పరగ నాయిలువేల్పు
భాగవత పదమ్ము పరమ పదము"

అని వీరి సిద్ధాంతము.

PDF Compressor Pro



ఎందఱో మహాకవులు భగవదారాధకు లున్నను వాసుదేవ నామశతకమున

"వరయోగీంద్రులె తెల్పలేని నిను
నెవ్వారున్ ప్రశంసింప నే
ర్తురె! భక్తుంబలికించు నీవె విన
నుద్యోగించినంగాక, ప
ల్కిరి, మున్ శ్రీశుకు లట్లకొల్తు
"శుకవాగ్దివ్యామృతాబ్ధీందు" సుం
దరునిన్ బమ్మెర పోతరాజసుతుఁ
గృష్ణా! వాసుదేవప్రభూ!

అనునెడ భాగవతాగ్రగణ్యుండగు పోతరాజు మహోదయుండొక్కఁడే వీరితలంపున కెక్కుటకుఁ బయిని సూచించిన గురుభావనయే కారణమై యుండును. ఆ భాగవత గురూత్తముని సిద్ధాంతసారమే పరమోపాదేయముగ వీరి మనసున హత్తినటులు;

'ఒకయేగానికో పేరు పెంపెసఁగగానో
కోరి మందాత్ములై
యొక సామాన్యుని కంకితంబిడఁగ
నుద్యోగింతురే, కావ్య క

PDF Compressor Pro



న్యకలఙ్ గొందఱు, వారు ని న్దెలియరయ్యా
వాంఛితార్థ ప్రదా
యకుఁగా మోక్షపద ప్రదాతవుగఁ
గృష్ణా! వాసుదేవప్రభూ.'

అను పద్యమే తేటతెల్లముగఁ జాటుచున్నది:—

మఱియు రేఫ అకారమైత్రిని సంధానించు నాచారమునఁ గూడ వీరు గురుమార్గాను యాయులుగనే గన్పట్టుదురు. రేఖామాత్రమయిన గురువుల జాడను వీడనొల్లని వారగుటవల్లనే వీరి గురుజాడ నామము సార్థకమేమో!

తెలుఁగున భగవత్పరములగు శతకములు పెక్కులు గలవుగాని, భగవన్నామావళి కర్థవివరణము గావించు శతకము లంతగాఁ గానరావు. నామానుసంధాన పూర్వకంబులగు దేవపూజా విధానములందు నాయా నామములకు మూలములై లీలారూపములగు దివ్యచరితముల సారము సయితము తప్పక స్మరణ పదవికిఁ దెచ్చుకొనఁదగినదని తోఁడివారలకు నివేదించు తలంపుతో నొక్కొక్క పద్యమున నొక్కొక్క నామమును సంఘటించి తదర్థమును వివరించు నియమమును దఱు

PDF Compressor Pro



చుగాఁ బాటించుచు, వీరీశతకము రచించుట మిక్కిలి సఫలమని నాయభిప్రాయము.

సుప్రసన్నములగు శర్మగారి కవితాభంగులను నేను విపులముగా వివరింపఁ బనిలేదు. సరసులగు చదువరులే వానిని బరికింపగలరు. వీరి రచనమందలి ప్రసాద మాధుర్యములు, సహృదయుల కెల్లరకు సమ్మోదము గూర్చ ననుటలో సందియము లేదు.

వీరిటులే యింకను శారదారాధనము గావించుచు నిట్టికృతులు పెక్కులు వెలయించి, కలిగిన కవితాపాటవమునకు సమగ్రముగు సాఫల్యము సంపాదించి కృతార్థులగుదురని నా విశ్వాసము.

శివాయ గురవేనమః

ఆంధ్ర విశ్వకళాపరిషత్,
గుంటూరు.

దువ్వూరి వేంకటరమణశాస్త్రి,
16—9—44.

PDF Compressor Pro

శ్రీమత్పరదేవతాయైనమః.

హాల్ముకాం : బెజవాడ.

8-12-41.

శ్రీ వాసుదేవనామ శతకము:—ఇయ్యది

శ్రీకృష్ణాష్టోత్తర శతనామముల ననుసరించి యొక్కొక్క పద్యమునం దొక్కొక్క నామార్థమును గూర్చి వ్యాఖ్యానప్రాయముగా వ్రాసినశతకము. చక్కని శైలిలో వ్యర్థపదములు లేక మృదుమధురమైన పద్ధతిలో నించుమించు కదళీపాకములో నున్నది. ఇయ్యది పండితులకే కాక పామరులకుఁగూడ హృద్యముగా నున్నది. కవి సహజధారకలవాడు పూర్వాచార పరాయణుఁడు, మిగుల భక్తుఁడు. ఆయాయంశము లీశతకమునందు సర్వత్ర స్ఫురించుచుండును. ఈయన యిప్పటికి మఱికొన్ని పద్యములు వ్రాసి యున్నను యియ్యదియే గణనీయమైనది. ఇంతలో నాఁగక యీయన ధార యింకను మిన్నయగు ప్రబంధరచనను గావింపఁజేసి కవికి నెక్కుడు శ్రేయోదాయకము కాఁగలదని నా విశ్వాసము. భగవంతు డీయనను సర్వవిధముల ధన్యుంజేసి యనుగ్రహించుఁగాక.

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, శతావధాని.

శ్రీ

కవిత్వాది కళలకు, గార్యఖడ్గములకు వన్నెకెక్కిన మాయమ్మ పుట్టింటి వంకవాడు రాఘవశర్మ. గురుప్రసాద లబ్ధమైన గోపాల మంత్రమే శర్మకు కవితా మంత్రమైనది. ఈ శతక రూపమున ఆకవిత చరితార్థమైనది. ప్రతిపదమున గృష్ణ భక్తి పారవశ్యము బట్టి యిచ్చు ఈ మృదు మధుర శతకము భక్తుల కరపుటము లలంకరించుగాక. గురూపదేశపు జాడలవెంట జగద్గురుని జాడలు పట్టుకొనుచున్న ఈ గురుజాడ కవి శతకము శ్రీ గోపాలకృష్ణ పరబ్రహ్మ ప్రీత్యర్థమగుగాక.

కాటూరు,<br>15—12—44.

కాటూరి వేంకటేశ్వరరావు.

PDF Compressor Pro

శ్రీ శివాయ గురవే నమః



# శ్రీవాసుదేవనామశతకము

కరుణన్ జేకొనుమీ! సుం
దరమగు శ్రీ వాసుదేవ నామశతకమున్
వరలుత మిది భవదష్టో
త్తర శతనామాభి వర్ణితము శ్రీకృష్ణా!

PDF Compressor Pro


శ్రీకృష్ణా ! యనిఁపిల్తుఁ బేర్కొనుదుఁదండ్రీ !
యంచుఁ బ్రార్థింతుఁ ద
ల్లీ ! కారుణ్య కటాక్షవీక్షణము లోలిం
గూర్పుమంచున్; గురూ !
సాకల్యంబుగ జ్ఞానమిమ్మని
నమస్కారమ్ము లర్పింతు న
య్యా ! కల్యాణ గుణాభిరామ
జయ కృష్ణా ! వాసుదేవ ప్రభూ. 1

శా॥ శృంగారంబగు నీదుపాదయుగముం
హృత్పీఠిపై భక్తుఁడౌ
బ్బంగిన్ నిల్పి తలంచుఁ దత్సదృశ
రూపంబెత్తి సాక్షాత్కరిం
పంగాఁ బూనుట దేమి యచ్చెరువు !
నీ వాత్సల్య సారమ్ము లె
న్నంగా నానోణా ! భక్తవశ్యుఁడవు,
కృష్ణా ! వాసుదేవప్రభూ. 2

PDF Compressor Pro


శా॥ ఇందందుంగల వన్నినామములు నిన్నే
పేర్కొన్నఁ భక్తిసిఁ
జెందుఁ బూజ లవెన్నిచేసినను దండ్రీ!
అచ్యుతానంత గో
విందా యఁ భవదీయ నామముల
సంప్రీతిన్ స్మరింతున్ సదా
నందంబొంది సుఖమ్ముఁ జెందెదను
కృష్ణా! వాసుదేవ ప్రభూ. 3

మ॥ కని భక్తిన్ గణనాథు, వాణిని రమన్
గామేశ్వరిన్ మ్రొక్కి; రా
ముని సేవించి; సువర్చలారమణునిన్
బూజించి; శ్రీనారసిం
హునిఁ బ్రార్థించి; శివు న్నుతించెదను;
గావో సర్వమున్ నీవు, నా
యన! సర్వాత్మకమూర్తి! నిన్ దలఁతుఁ
కృష్ణా! వాసుదేవ ప్రభూ. 4

PDF Compressor Pro



మ॥ పురుషార్థప్రదు వేదవేద్యుఁ ద్రిజగత్
పూజ్యున్ జగద్వల్లభున్
బరిపూర్ణున్ నిఖిలేశ్వరున్ విమలభాస్వ
ద్దివ్య త్రైలోక్యసుం
దరు గల్యాణు హరిన్ బరాత్పరుఁ జిదానంద
స్వరూపున్ గురున్
స్మరియింతున్ మదభీష్ట సిద్ధికయి
కృష్ణా ! వాసుదేవ ప్రభూ. 5

మ॥ అరయఁగ సద్గురు భాస్కరోదయము చే
నజ్ఞానపుం జీఁకటుల్
పరువెత్తఁగ వెలి లోన వెల్గెడిని దివ్య
జ్ఞానపుంజ్యోతి యీ
శ్వర విష్ణ్వంబుజ సంభవాదులు
పరబ్రహ్మంబు నా సద్గురుం
డరయఁగ వారికి నీ కభేదమిలఁ
కృష్ణా! వాసుదేవప్రభూ. 6

PDF Compressor Pro



మ॥ కరుణాశ్రీయగు వేంకమాంబజననిఁ
గాండిన్యగోత్రోద్భవుఁ
గురుజాడాన్వయుఁడౌ, త్రియంబకగురుఁ
బూజ్యుఁ మురారిస్ఫుర
ద్వరపాదార్చను మత్పితామహుని నిత్యం
బాదినారాయణుఁ
స్మరియింతుఁ గురుదైవతమ్ములని,
కృష్ణా! వాసుదేవప్రభూ. 7

మ॥ శతకంబొక్కటిఁగూర్పనెంచితి దయా
స్వాంతుండవై పల్కఁజే
సితివా! నీకును బేరు, దాన ఫలముఁ
జేకూరునా కింక, సం
చితభక్తిఁ బఠియింప నబ్బును జయశ్రీ
జన్మమున్ జెందు ధ
న్యతఁ బూజించెద నామమంజరులఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 8

PDF Compressor Pro


మ॥ ఒకయోగానికో పేరుపెంపెసఁగఁగానో
కోరిమందాత్ములె
యొకసామాన్యుని కంకితంబిడఁగ
నుద్యోగింతురే కావ్యక
న్యకలన్ గొందఱు, వారునిన్ దెలియరయ్యా
వాంఛితార్థప్రదా
యకుగా మోక్షపదప్రదాతవుగఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 9

మ॥ కమలానాధ! మదీయమానసము
లోకంబెల్ల శోధించె, భ
క్తి మరందమ్ము స్రవించు హృద్వనజమున్
దివ్య ద్భవత్పాద ప
ద్మము లం దర్పణసేయుదున్ గొను
భవత్సాన్నిధ్యమున్ జేరి, జ
న్మము సాఫల్యమునొందు పూజయిదే,
కృష్ణా! వాసుదేవప్రభూ. 10

PDF Compressor Pro



మ॥ నిగమస్తుత్య పదాంబుజద్వయమువానిన్
నిర్మలాకారు, మే
లగు శుద్ధస్ఫటికప్రకాశు, వనమాలాలంకృతున్,
శంఖచ
క్రగదా పద్మయుతున్, జతుర్భుజుని.
నిన్ బ్రార్థింతునెవ్వేళ నో
జగదీశా! హరివాసుదేవ యని
కృష్ణా! వాసుదేవప్రభూ. 17

మ॥ తనగారాపుఁగుమారుఁగాఁగనె.
యశోదాదేవి నిన్, నందుఁడున్
బెనిచెన్ ముద్దుగ గోపకుల్ హితునిగాఁ
బ్రేమించి, రాగోపికల్
నినుఁగామించి, సుఖమ్ముఁజెందిరఁట
యాలీలావినోదమ్ము లో
య్యన జూపింపు, సనాతనా! మరల
గృష్ణా, వాసుదేవప్రభూ. 18

మ॥ పసిపాపన్ బురిటింట నిన్నుఁగసివోవన్
జంపఁబోఁగంసరా
క్షసుబాధిన్ బడనున్న, నిన్ వ్రజము వీఁకన్
జేర్చి కాపాడఁగా
వసుదేవుం డెటునేర్చె! బంధనగృహా
వాసుండు, నీలీలకున్
వసుదేవాత్మజ! యేది దుస్తరము,
కృష్ణా! వాసుదేవప్రభూ! 19

మ॥ సకలమ్ముల్ భవదీయశాసనమునన్
సాగున్, నరున్ రిత్తకో
రిక లోకోన్మడి ముంచివై చుతటి
వేటే దారియున్ దోఁచి, తోఁ
పక వర్తించునతండు, నిత్యపదమున్
బ్రాపించు, పుణ్యుండవీ
వకదా! నిన్ గనరేమి, కర్మమిది !
కృష్ణా! వాసుదేవప్రభూ. 20

PDF Compressor Pro


శా॥ లీలామానుష విగ్రహా! తెలియఁగా లేరా
భవాదుల్, భవ
లీలాసంగతి, దొంగబూచి తనమే లే
నీకు భక్తాళితో
వాలాయమ్ముగ, నీదురూపుఁ గనిపింపన్
జేయఁగా రాఁగదే
చాలుంజాలు, నుపేక్షసేయకుము,
కృష్ణా! వాసుదేవప్రభూ 21

మ॥ ఇభరాజున్ గరుణించి, ద్రౌపదిఁగృపా
దృష్టిన్ విలోకించి మేల్
శుభమర్పించి, కుచేలు నేలితని, వించున్
నిన్నె శ్రీవత్సకౌ
స్తుభధారిన్ శరణంటి మంటి నిఁకనెందున్
లోటు లేదయ్యె నా
కభయంబైన వరంబొసంగు మిఁక
గృష్ణా! వాసుదేవప్రభూ. 22

PDF Compressor Pro


మ॥ జగతిన్ దల్లికిఁగన్న బిడ్డపయి
వాత్సల్యమ్ము నైజమ్ము గాఁ
దగు, నీకున్ మఱి, యట్లుగాదయ,
యశోదావత్సలా! తల్లికో
ర్కఁగ, గర్భంబునఁ బుట్టి, ప్రోచితి దయన్,
రానిమ్మఁటా, ప్రేమ నో
సగుణారాధక భక్తకల్పకమ!
కృష్ణా! వాసుదేవప్రభూ! 23

మ॥ ఫలమో, పుష్పమొ, పత్రమో, సలిలమో,
ప్రాప్తించుఁ గానంత ని
శ్చలభక్తిన్ భవదంఘ్రి యుగ్మమున
కర్చల్ చేసి యర్పింతుఁగా
వలెనే, నీవు మఱొండు, భక్తగుణ
సంపల్లేశమే మేటి భూ
షలు, వారల్ తరియింత్రు సర్వమిడి,
కృష్ణా! వాసుదేవప్రభూ. 24

PDF Compressor Pro


మ॥ హరి ! యంచున్ హరి ! శ్రీహరీ! యనుచుఁ
బ్రహ్లాదుండు నిన్వేఁడి, దు
ర్భర, దుఃఖ ప్రద ఘోరసంసరణ
పారావారమున్ దాఁటె, శం
కరులున్ నీకరుణా కటాక్ష మొలుకంగా
దాఁటి; రవ్వారి శ్రీ
నరసింహాకృతి నేలు నిన్ దలతుఁ
కృష్ణా ! వాసుదేవప్రభూ. 25

మ॥ నిగమస్తుత్య పదాబ్జుఁ బీతవసనున్
శ్రీవత్సునిన్, శంఖ చ
క్రగదాబ్జాదియుతున్ జతుర్భుజుని
మేఘశ్యాముఁ గంజాక్షు, సో
యగపున్ బెన్నని; రత్నమండిత
కిరీటాలంకృతున్ నిన్నుఁగా
నఁగనౌ, వారలె, ధన్యజీవనులు,
కృష్ణా! వాసుదేవప్రభూ. 26

PDF Compressor Pro



మ॥ కననౌనే! కనువారి పేరు నిలుపంగాఁ
గల్గు సంతానమున్
గనఁగా నేర్చినవారు, ధన్యు లరయంగా,
దేవకీనందనా!
యని గోపాంగన లెల్లఁ బిల్వ వినిలో
నానందముం జెందు త్వ
జ్జననీ భాగ్యవిశేష మెన్నుదునుఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 27

మ॥ సకలైశ్వర్య విరాజమానుఁడవు,
శ్రీశా! నీవె దిక్కంచు, న
మ్మికఁ సేవించెడి భక్తకోటి కొకలేమిన్,
గూర్పఁగా నేల, వా
రికి గర్వాంధతఁ బాపనో, మరల,
సుశ్రీలం గటాక్షించి, పా
యక, చేపట్టనో, తెల్పు నీమహిమ,
కృష్ణా! వాసుదేవప్రభూ. 28

PDF Compressor Pro



మ॥ సుకరంబీ దనుజున్ హరించెద నటంచున్,
నీవు కాల్ దన్నుచో
వికలంబై, శకటంబు నేలఁబడె, లో
భీతిల్లిరా తోడిగో
పకు, లిట్లా, శకటాసురున్ సులువుగా
భంజించు నీనేర్పుఁబా
యక, కీర్తించెద, సంస్మరించెదను,
కృష్ణా! వాసుదేవప్రభూ! 33

మ॥ సుజనుండొక్కరుఁ డుద్భవించుకతనన్
శోభిల్లుఁదద్వంశ, మీ
వు జనింపందగు వంశమెట్టిదన నొప్పున్
నీవు మున్ నందునిం
ట జనింపన్ దరియించి రచ్చటిజనుల్
నందవ్రజాధార! మా
న్యజనానందనునిన్ స్మరించెదనుఁ
కృష్ణా! వాసుదేవప్రభూ. 34

మ॥ ఇహసౌఖ్యంబు లశాశ్వతమ్ములని గాదే
సచ్చిదానంద వి
గ్రహ! నీపాదసరోరుహమ్ముఁ గొలువన్
గాంక్షించు భక్తుండహో!
బహుజన్మార్జిత పుణ్యసంచయమునన్
బ్రాప్తించు నీ సేవ, యో
యహిపర్యంక! రమావిలోల, హరి!
కృష్ణా! వాసుదేవప్రభూ. 35

మ॥ "తనయా! పాలిదె, డించివత్తుఁజను బాల్
ద్రావంగనో నిద్దె, చి
ల్కిన వెన్నన్, సరిదీఁయ నీయ"వను, తల్లిన్
లోఁజనన్ జూచి, కి
న్కను, భాండమ్ము విదల్చి, వెన్నదిని
నేగన్ బాలు నిన్ గాంచెదన్
దను వెల్లన్నవనీతలిప్తునిగఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 36

PDF Compressor Pro



మ॥ అలగోపాంగనఁ గన్మొఱంగి, కడు
నొయ్యారంబుగా, వెన్నము
ద్దలు, మిన్వీధికిమీటి, పట్టె దరచేతన్;
జేవిడన్ నవ్వి విం
తలుగాఁ జిందులుద్రొక్కెదీవు నవనీతంబన్న
నాటాడుకా
యలుగాఁ ద్రోచెనో! నాట్య మాడుటకు
గృష్ణా! వాసుదేవప్రభూ. 37

మ॥ ఘనదారిద్ర్య నిపీడితుండయిన,
రోగగ్రస్తుఁడైనన్ నిరా
శను జేడ్పడ్డ, నికృష్టుఁడైన, నెపుడే
స్వప్నంబునన్, భక్తిమై
ననఘా! నీవరనామ సంస్మరణ
సేయంజాలు నవ్వానిఁబె
ల్చన, ఘోరాఘు, విముక్తుఁ జేసెదవు
కృష్ణా! వాసుదేవప్రభూ. 38

PDF Compressor Pro



మ॥ "తగ వేలా! తరివెన్నఁదెచ్చితిని, నా తండ్రీ!
  యిఁకన్, లే, భుజిం
పఁగ" నంచున్,నినుఁదల్లి, మేలొ్కలుప
  "నమ్మా! వెన్నఁ దెమ్మంచు," విం
తగఁగన్పిప్పితివౌర! నీకునవనీతంబే
  నవాహారం; బిం
పగు, నోళ్ళక్కరి కొక్కవస్తువది, *
  కృష్ణా! వాసుదేవప్రభూ. 39

మ॥ ఘననిద్రన్ ముచుకుందుఁడున్న గుహదాఁగన్
  నీవు పర్వెత్తి వా
యిన, నీవెంటనె, గర్వి కాలయవనుం
  డేతెంచి, నిద్రించు, భ
క్తుని, నీవేయని లేపి, కూలె,
  ముచుకుందున్ వేప్రసాదించి ర
క్షణఁగా వించితి, వెంత నేర్పరివి!
  కృష్ణా! వాసుదేవప్రభూ. 40

---

* పాఠాంతరము-భోజనము.

PDF Compressor Pro



మ॥ నీశక్తిన్ గనలేక జారుఁడని సందేహించి
దర్శించు, మా
నీశున్ నారదుశంకఁబాపుటకుఁగాదే!
షోడశ స్త్రీసహ
స్రీశా! యేయిలుచొచ్చు నాతఁడట
నీవేదోచుటల్, నీదు మా
యాశక్తిన్, గనువారలెవ్వరిలఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 41

మ॥ త్రిగుణంబుల్ జనియించు, నీవలన,
వృద్ధిం జెందు నీచే, లయం
బగు నీలోన, నగమ్యగోచరములయ్యా!
నీవిలాసమ్ములో
త్రిగుణాతీత త్రిభంగివైన నిను
వర్ణింపంగ, దుస్సాధమే
యగు, సాధ్యంబగు నీకృపాకలనఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 42

PDF Compressor Pro


మ॥ మధురానాథ! త్వదీయవాక్కుల సుధా
మాధుర్య మొల్కున్ గడున్
మధుపచ్ఛాయఁ దిరస్కరించు కురులన్
మాధుర్యమే గుల్కెడిన్
గ్రథిత పరిస్ఫుట వేణునాదమును
నౌరా! చిల్కుమాధుర్య మి
ట్లధిపా! నీ మధురాకృతిన్ గనెదఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 43

మ॥ నిను వస్త్రంబులకై పదింబది మదిన్ వేఁడన్
తను ప్రాణ ర
క్షణకై బొబ్బలువెట్ట భార్యవనుంపగా
వచ్చి చేసాప జ్ఞా
తి నిరోధమ్మునఁ దేరు దోలుమని,
ప్రార్థింపన్, మఱేమన్న, పా
యని భక్తిఁ దయసేయుమంచనెదఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 44

PDF Compressor Pro


మ॥ వరయోగీంద్రులె తెల్పలేని నిను,
నెవ్వారుఁ బ్రశంసింప, నే
ర్తురె! భక్తున్ బలికించి, నీవె, విన,
నుద్యోగించినఁ గాక, ప
ల్కిరి మున్ శ్రీశుకు లట్ల గొల్లు
శుకవాగ్ది వ్యామృతాబ్ధీందు సుం
దరునిన్, బమ్మెరపోతరాజనుతుఁ గృష్ణా!
వాసుదేవ ప్రభూ. 45

మ॥ తరుణాబ్జారుణ కాంతిగల్గి, మృదువై,
దాసార్చిత శ్రీమనో
హర, పద్మాంకుశ, దివ్యలాంఛణిక
రేఖాలంకృతంబై, శుభా
కరమై, భక్తజనాశ్రయంబయి
జగత్కల్యాణముల్ గూర్చు, సుం
దర గోవింద భవత్పదద్వయము
కృష్ణా! వాసుదేవప్రభూ. 46

PDF Compressor Pro


మ॥ క్షితి జన్మించినదానికిన్ ఫలము నిన్
    సేవించుటే, యోగి సం
శ్రిత, యోగీశ్వర, దివ్య యోగిపతి!
    నిన్ జిత్తంబులందుంచి, స
ద్గతి నీవేయని, సంస్మరించెదరు,
    యోగధ్యాన నిష్ఠాగరి
ష్ఠత యోగేంద్రులు, యోగసిద్ధికయి,
    కృష్ణా! వాసుదేవప్రభూ. 47

మ॥ పసిబాలెంతలు పాలులేవనుచు నిన్
    బ్రార్థింపఁ గాళ్ళందియల్
వెస ఘల్ ఘల్లున మ్రోయఁగా నరిగి,
    తద్బృందావనిన్ గల్గుధే
ను సహస్రంబును దెచ్చియిచ్చిన నినున్
    బూజింతు, గోపాల వే
ష సముద్భాసితు, వత్సవాటచర
    కృష్ణా! వాసుదేవప్రభూ. 48

మ॥ భవదీయాంచిత నామముల్ క్రియలు
రూపమ్ముల్ విశిష్టమ్ములే
యవు, భక్తుల్ నిజచిత్తవృత్త్యనుగుణంబౌ
మాడ్కినిఁ జేరి, సం
స్తవముల్ సేయ ననుగ్రహించెద వనంతా!
సర్వభూతాత్మ కుం
డవు, నీచర్యలనంతముల్ దెలియఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 49

మ॥ ఖరదేహంబున, ధేనుకాసురుఁడు రాఁగా
వానిపాదమ్ములన్
గరయుగ్మంబునఁబట్టి కొట్టవె! తరు
స్కంధమ్ములన్ ధేనుకా
సురు భంజించిన యట్టిపోడిమి కడున్,
జోద్యంబు, గోపాలురం
దఱు, వీక్షించి, కృతార్థులైరపుడు
కృష్ణా! వాసుదేవప్రభూ. 50

మ॥ తొడపైఁ జేరిచి ముద్దులాడ బరువై
దోఁపన్ నినున్ జారఁగా
విడువన్ దల్లి సమీరదైత్యుఁడు వడిన్
వెన్వెంటఁ గొంపోయి, వెం
బడిఁగూలెన్ దృణీకృత
తృణావర్తుండవయ్యున్ భువిన్
గడుభీతిన్ జనఁజూచె డెందులకో!
కృష్ణా! వాసుదేవప్రభూ. 51

మ॥ నినుఱోఁటన్ వెసఁగట్టి, తల్లి విడువన్
నిర్భీతిమైఁ బోవు త్రో
వను బెన్మద్దులజంట యడ్డమయినన్
భంజింపవే వాని, నో
యనఘాత్మ! యమలార్జునాపహరణ
ఖ్యాతిన్ బ్రవర్తించి, వి
ఘ్ననికాయం బడఁగించి, నన్మనుపు,
కృష్ణా! వాసుదేవప్రభూ. 52

PDF Compressor Pro



మ॥ దరియన్ వచ్చిన ధేనుకాసురు వడిన్
దాళమ్ములన్ గొట్టి, నా
తరులొండింటిని, దాకుచున్, విఱిగి
గాంతారమ్మునన్ ఘోరమం
చురు మేఘధ్వని వాయువుల్ చెలఁగ
నట్లుత్తాలతాలమ్ములన్
ధర భేదించుబలున్ నినున్ దలఁతుఁ
గృష్ణా! వాసుదేవప్రభూ, 53

మ॥ పసిబాలున్ గరుణార్ద్రచిత్తు, వరగోపాల
ప్రభున్ వాక్సుధా
రసమున్ గుల్కెడివాని, పింఛము తలన్
రాజిల్లు వానిం బ్రఫు
ల్ల సరోజాక్షునిఁ బీతవస్త్రుని
తమాల శ్యామలాకారునిన్
వసుదేవాత్మజునిన్ దలంచెదనుఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 54

PDF Compressor Pro


మ॥ మును కాళీయ ముఖోగ్ర దుర్విషభయమ్ముం
బాపి దావాగ్ని పై
కొన; వారించియు, నొక్క గోటికొనపై
గోవర్ధనంబెత్తి క్రి
న్ననఁ గాపాడితి, సర్వగోకులము నన్నా !
గోపగోపీశ యే
మనుదున్! నీ నిజభక్త తత్పరత
కృష్ణా ! వాసుదేవ ప్రభూ. 55

సు॥ అతిమాత్రంబగు పూర్వపుణ్యమున
బాహ్యప్రక్రియల్ వీడి సం
తతయోగ ప్రతిపాద్యవస్తువగు నిన్
ధ్యానించునా యోగి సం
తతి, యోగంబయి, యోగిచంద్ర హృదయాంత
ర్వర్తివై, యోగివై
యతుల ప్రాభవయోగ మిచ్చెదవు
కృష్ణా ! వాసుదేవప్రభూ ! 56

PDF Compressor Pro



మ॥ తమిదీఱన్ నినుఁగాంచ నాసగొను
భక్తశ్రేణికీవే కటా
క్షమునన్ దర్శన మీఁదలంచినను
సాక్షాత్కారముల్ గల్గు ని
త్యము, నిష్కామతమై చరింపవలెఁగాదా!
కోటిసూర్య ప్రభున్
రమణీయంబుగ నిన్నుఁ గాంచుటకుఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 57

మ॥ అతుల ప్రాభవ వైభవోన్నతుల
నిత్యానందముఁ జెందు సం
గతి, నీ సేవఫలమ్ము, నీకొలువు గల్గఁ
లోటులేదెద్దిఁ; స
మ్మతిఁబాలించిన రాజరాజవు;
స్వధర్మంబున్ బ్రవర్తించు మా
నృత, నిమ్మయ్య యిలాపతీ! సుకృతి!
కృష్ణా! వాసుదేవప్రభూ. 58

PDF Compressor Pro



మ॥ ఘనతేజోమయరూపులౌ శశియు,
నక్షత్రంబులున్, భాస్కరుం
డును, సర్వగ్రహముల్ వెలుంగ, దివమందున్
రేయి నీసర్వమున్
గననౌ, నవ్వి, నశించినప్డు వెలుఁగంగా నౌ
పరంజ్యోతి వె
ట్లనుకూలింతో! తమస్సుపోనడచి
కృష్ణా! వాసుదేవప్రభూ. 59

మ॥ యదువంశంబు పవిత్రమై జగతిఁ
బెంపారెన్ యశోవల్లి నీ
వుదయంబందుటఁజేసి, యందు భవదీ
యోత్సాహలీలాకథల్
మదికానందము గొల్ప యాదవుల
నేలన్ వచ్చితో! నీలతో
యదవర్ణా! హరి! యాదవేంద్ర! యదు
కృష్ణా! వాసుదేవప్రభూ. 60

PDF Compressor Pro



మ॥ సరి నీయిచ్చ యదెట్టులో యటు, భవ
త్వం దర్శనంబిమ్ము, దే
వరపాదాబ్జములన్ నిరంతము హృ
త్పద్మమ్మునన్, వీడకే
స్థిరభక్తిన్ గొలువన్ వరమ్మొసఁగు తృప్తిన్
జెంది, పూజింతు, సుం
దరగోపాల, యదూద్వహా! యనుచు
గృష్ణా! వాసుదేవప్రభూ. 61

మ॥ ఎపుడైనన్ భవదీయదర్శనము నాకీ
జన్మ మందున్నదో
కృపఁ జేపట్టెదొ! పల్కరించెదొ! యటం
చేనాసచే నార్తినై
దపియింపన్ స్ఫుటరూపమున్ గొనక యే
తండ్రీ! యిటుల్ నిల్చెద
చ్చపు, నీరూపును జూపి ప్రాపొసఁగు
కృష్ణా! వాసుదేవప్రభూ. 62

PDF Compressor Pro



మ॥ ఘననీలాభ్రశరీరుఁ, బీతవసనున్,
గంజాక్షు, మందస్మితా
నను, నుత్తంసిత బర్హిబర్హు, మురళీ
నాదైకలోలున్, రమా
వనజాతాయత లోచనాశ్రిత మహావక్షున్,
మనశ్చోరునిన్,
వనమాలిన్, నినుఁ గాంచుటెన్నఁటికో!
కృష్ణా! వాసుదేవప్రభూ. 63

మ॥ ఒకపూవున్ గొని రుక్మిణీసతికి మున్
యోగీంద్రుఁడీఁగా, సహిం
పక నిందించెడి, సత్యకోర్కె నెఱవేర్పన్
పారిజాతాపహా
రకుఁడై వేల్పుల మ్రానునాటవొకో
యారామమ్మునన్, ద్రోసిపు
చ్చక, నావిన్నప మాలె, చేకొనుము,
కృష్ణా! వాసుదేవప్రభూ. 64

PDF Compressor Pro



మ॥ బలియుం డింద్రుఁడు ఆలవాన గురియింపన్
జొచ్చి భీతిల్ల కీ
వల రండందఱు దీని క్రింద నిలువన్
భద్రింబునాదండ, శం
కిలకే, చేరుడటంచు, గోపతతి
రక్షింపంగ, గోవర్ధనా
చలమున్ గేలనముద్ధరించితివి,
కృష్ణా! వాసుదేవప్రభూ. 65

మ॥ అల బృందావనగోగణమ్ము, మును
పుణ్యంబేమి సేయంగ, న
వ్వల యోగుల్ కనలేనిదైవమువు
గోపాలుండవై నందగో
కులమం దుద్భవమంది, కాచితివి, మున్
గోసంఘమున్ గొల్లని
చ్చలు నిన్ భక్తులపాలి పెన్నిధిని,
గృష్ణా! వాసుదేవప్రభూ. 66

PDF Compressor Pro



మ॥ అది లే దియ్యది లేదటం చురక, నిత్యం
బాసచేఁ గాంతు సే
సెదరే మూఢులు, సర్వజీవులకు
సాక్షిత్వమ్మునన్ బొల్తు వీ
వె దయాశాలివి సర్వపాలకుఁడ వీవే
కాదె; నీ వేరి కె
య్యది యోగ్యం, బది వారికిచ్చెదవు;
కృష్ణా! వాసుదేవ ప్రభూ. 67

మ॥ స్వమతాచారము వీడిపోఁ బరమతా
చారమ్ము లే, స్వీయధ
ర్మములై ప్రాకఁ యధర్మమెల్లెడలఁ గ్రమ్మన్
ధర్మ సంరక్షణా
ర్థమిలన్ నీ వవతార మెత్తి మరలన్
ధర్మ ప్రతిష్ఠాపనో
ద్యమమున్ బూనె దజుండవయ్యు
భువిఁ గృష్ణా! వాసుదేవప్రభూ. 68

మ॥ నిను వేదంబులు యిట్టివాఁడవని వర్ణింపన్
బ్రయత్నించి, యం
త నవాఙ్మానస గోచరుండనుచు
నానందమ్మొటంచున్, నిరం
జనుఁడంచున్ వచియించి, యూరకె,
నీఁకనే శక్తుండనే నీవెటుల్
నను బల్కించెదో, యటె పల్కెదను
కృష్ణా! వాసుదేవప్రభూ. 69

మ॥ మది కాశ్చర్యముగల్గు నాస్థితి వచింపన్
లోఁ విచారింప ము
ప్పది యార్వత్సరముల్ వెసన్ గడచె
నీపాదద్వయిన్ గొల్చు సం
పద, యీనాఁటికిఁ గల్గదే, యెపుడు
సంప్రాప్తించు నీసేవ, యె
య్యది గత్యంతరమో, యిఁకన్ దెలుపు!
కృష్ణా! వాసుదేవప్రభూ. 70

PDF Compressor Pro



మ॥ ధ్యానం బేమియు నిల్వదే! మఱి పర
ధ్యానంబె మెండయ్యె, నా
లో నాకే కడుసిగ్గునౌ, నెటుల నిల్పఁగ
నీ పదధ్యాన మిా
వే, నాసద్గురుమూర్తి, వీవుగనఁగా
నేలోపముఁ రా, దిఁకే
మైనఁ నీదయ, యేమిచేసెదవొ!
కృష్ణా! వాసుదేవప్రభూ. 71

మ॥ ఒకమాత్రైనను నీముఖాంబుజము నా
కొక్కింత చూపింప, వ్రా
రక వేభంగుల నెంత వేఁడికొనినన్
రాదాయె నొక్కింత నీ
దుకృపాంకూర మిదేమి, కామజనకా!
దుఃఖాబ్ధిలో మున్గనీ
యక చేపట్టవె! చాలు నీచలము,
కృష్ణా! వాసుదేవప్రభూ. 72

మ॥ కనుమూయంగనె నీవు; కానవగు లోకంబెల్ల
వెన్వెంట మా
యును, నీవించుక కన్నులందెఱవ
దివ్యోత్కృష్టలీలన్ వెలుం
గును, నీయిచ్చకు వేఱులే, దెపుడుఁ
గల్గున్ నాపయిన్ గంజలో
చన! కారుణ్య కటాక్షవీక్షణము
కృష్ణా! వాసుదేవప్రభూ. 73

మ॥ అల విష్ణుశ్రుతి కల్మషోద్భవులు,
ఘోరాకారు, లత్యుగ్రక
ర్ములు, శూరుల్, మధుకైటభాసురులు,
గర్వోల్ రేఁచి, మున్ బ్రహ్మపై
నలుకన్ దూఁక, మదాసురాళిని, మధుఘ్నా
యూరులందుంచి, తు
న్కలుగాఁ ద్రుంచితి కాదె చక్రమునఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 74

PDF Compressor Pro



మ॥ దధిమాధుర్యము మేలు, మేలు మధువుల్,
ద్రాక్షాఫలం బంతకున్
మధురంబౌ, మఱి కండచక్కెరల, యా
మాధుర్య మింకేమనన్
బృధివిన్ పెన్మధురంపు వస్తువులలో
శ్రేష్ఠముగాఁ జూడఁగన్
మధురానాధ ! త్వదీయనామసుధ;
కృష్ణా ! వాసుదేవప్రభూ. 75

మ॥ నిను భక్తిన్ మది నమ్మియుండవలె నెందే
ప్రోచు టేపాటి, దీ
జను లెప్డేని, విపత్పరంపరలఁ
గృష్ణా ! ద్వారకా నాయకా !
యని పిల్వంగ ననుక్షణం బభయ మీయన్
వత్తువే వేగ, నా
యన! నీ వెంతదయాసముద్రుఁడవో !
కృష్ణా ! వాసుదేవప్రభూ. 76

PDF Compressor Pro



మ॥ బలమీవే, సకల ప్రపంచము సృజింపన్
బెంపఁ, జాలింప, దో
ర్బలునిన్ దుర్బలు, నీవెకా బలమువై
రక్షింతు, దేవాళికిన్
బల మన్నింటికి నీయనుగ్రహ బల
ప్రాబల్య, మాధార, మం
జలి గావించెదనో, బలీ ! సబల
కృష్ణా ! వాసుదేవప్రభూ. 77

శా॥ శ్రీరాజీవ దళాయతాక్షుఁ గరుణా
సింధున్ ఘనశ్యామలా
కారున్, బర్హాకృతావతంసు, మురళీ
గానామృతాస్వాదు, నా
భీర క్షేమ విధాయిఁ, బీతవసనున్
బృందావనీమధ్య సం
చారున్, గోపకిశోరునిన్ దలఁతుఁ
గృష్ణా ! వాసుదేవప్రభూ. 78

PDF Compressor Pro


మ॥ తులసీదామ విభూషణా ! తులసికిన్
దుల్యమ్ముగ వేఱున్న దే
తులసీ దివ్యవనమ్మునం దిరిగి
సంతోషింతు వెల్లప్డు శ్రీ
తులసీపూజల శ్రేష్ఠమా తులసిచేఁ
దూచెన్ దులన్ రుక్మిణీ
జలజాతేక్షణ మున్ను నిన్ను హరి
కృష్ణా ! వాసుదేవప్రభూ. 79

మ॥ ప్రమదారత్నముతోడ రత్నము గ్రహింపన్
జాంబవంతున్ బరా
క్రమమేపార జయించి నిందనిడు
సత్రాజిత్తు రావించి స
త్యము విన్పించితివో శ్యమంతమణి హర్తా !
యూతఁడెంతేని నె
య్యమునన్, బుత్రినొసంగఁ జేకొనవె!
కృష్ణా ! వాసుదేవప్రభూ. 80

PDF Compressor Pro



మ॥ పరమోత్కృష్ట తపంబొనర్ప, బదరీ
ప్రాంతమ్ము నం దీవు; మున్
నరనారాయణరూప మెత్తితపుడా
నారాయణాంశంబునం
దిరమౌ, నూరువుఁజీల్చి, దివ్యసతులన్
సృష్టింపఁ గామించు ని
ర్జర నారీతతి గర్వముల్ సడలె
కృష్ణా! వాసుదేవప్రభూ. 81

మ॥ ఆకారమ్ము; గులమ్ము; సంపదలె
కావయ్యె నినుం జేర నీ
లోకం బందొక భక్తివస్తువది చాలున్
నిన్ను మెప్పింప ము
న్నా కుబ్జన్ గరుణించి యేలితివి గాదా!
గంధమీయంగఁ గు
బ్జాఽకృష్ణాంబరధారి నీ దలతుఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 82

మ॥ నినుఁ బూజించు స్థలంబుఁజూడఁ జనుచో
నీ దివ్యనామమ్ముఁ బే
ర్కొను వారిం గనుచోఁగృపన్ మునుపు భక్తున్
బ్రోచు నీ సత్కథల్
వినుచో నించుకగల్గు, నీస్మరణ హృత్ప్రీతిన్-
సదా సేయనీ
యని, నీమాయ, యదేమియో తెలుపు!
కృష్ణా! వాసుదేవప్రభూ. 83

మ॥ పరమ శ్రీ పురుషా! హరీ! పరులఁగొల్వన్
సౌఖ్యమే యెప్పు డె
వ్వరి నేఁడం జన నీక నామనసు నీపై
నిల్పరాదే! యెటుల్
జరుగన్ జాలునో దేహయాత్ర యను
చర్చల్ నాకిఁకేలా! భవ
చ్చరణాబ్జంబులు నమ్మలోటగునె
కృష్ణా! వాసుదేవప్రభూ. 84

PDF Compressor Pro


మ॥ హరి నీవే యని చెప్పినన్ దెలియలేఁడా
  కంసుఁడున్, ముష్టికా
సురచాణూరులమల్లయుద్ధగతిచే
  స్రుక్కింపగాఁ జేయునే
ర్పరి; వాకంసుని వీటఁజూపితివి
  నీబాహాబలప్రౌఢి, నీ
వరయన్ దుష్టులనేచఁబుట్టితివి
  కృష్ణా! వాసుదేవప్రభూ. 85

మ॥ దరిలేనట్టి భవాబ్ధిలో సుత కళత్ర
  వ్రాతముల్ ముంపగా
జరయున్ నక్రము నోరు విప్పఁగ
  రుజా సంఘాత వీచుల్ పర
స్పరముల్ బైకొనె, నేదిదారి యిఁక నో
  సంసారవైరీ, హరీ!
శరణంటిన్ గరుణింపు మీవగతి
  కృష్ణా! వాసుదేవప్రభూ. 86

PDF Compressor Pro



మ॥ కమలేశా! కమలాక్ష! కౌస్తుభమణి
గ్రైవేయకోద్భాసితా
కమనీయానన! కాంచనాంబరధరా!
కల్యాణదా! భక్తహృ
త్కమలాగారవిహార! కామజనకా!
కంసారి! * కారుణ్యర
త్నము! కాపాడు! కటాక్షమొల్క యిఁక
గృష్ణా! వాసుదేవప్రభూ. 87

మ॥ సమరంబందు మురారి నిన్ గెలువఁగా
శక్తుండెటన్ గల్గు, ది
గ్భ్రమమున్ గొల్పెడు నామురాసురు, గదన్
ఖండించి యవ్వాని శీ
ర్షములైదున్ బుడమిన్ వడిం బడఁగ
నీచక్రాహతిం గూర్చి సౌ
ఖ్యముఁ జేకూర్చితి నాకవాసులకు
గృష్ణా! వాసుదేవప్రభూ. 88

PDF Compressor Pro


మ॥ అలినీలాలక, సత్యభామయునుఁ దోడై
నీదరిఁ నిల్వ నా
ఖలుఁ బ్రాగ్జ్యోతిష పట్టణాధిపు, నిలా
కాంతా కుమారుఁ సము
జ్జ్వలదేహుఁ నరకాసురుఁ గదిసి, నీ
చక్రంబునన్ జంప, వం
తలు మాన్చెఁ నరకాంతకా! పుడమి
గృష్ణా! వాసుదేవప్రభూ. 89

మ॥ నినువాకొందరు జారుఁడంచుఁ దెలియఁ
లేకార, నిన్నట్లనఁ
జను నే, నీకుఁబరుల్ గలారె, సకలాంత
ర్యామివౌ నీకుఁ బ్రీ
తి నిజం బెల్లరపట్లఁ దుల్యమె
యనాదిబ్రహ్మచారీ! నిరం
జన! జారుం డెటులయ్యె దిట్టెఱుఁగ,
గృష్ణా! వాసుదేవప్రభూ. 90

---

* కారుణ్యరత్నము = కారుణ్య చింతామణి.

PDF Compressor Pro



మ॥ తను వైరుల్ సభలోఁ బరాభవము నొందన్
జేయఁగా, నద్దికా
దని వారించెడి వారలం గనమి, కృష్ణా!
ఆపదుద్ధారకా!"
యని మ్రుక్క ద్రౌపది కుయ్యిడన్, వలువ
లీయంజాలి తీ వక్షయం
బని, కృష్ణా! వ్యసనాళికర్శకుఁడ
కృష్ణా! వాసుదేవప్రభూ. 91

మ॥ మును కౌంతేయులు రాజసూయమునఁ
దాంబూలమ్ము నీకీయ న
ర్ఘ్యాన కేఁజెల్లును, ముందు గొల్లఁడెటు
లర్ఘ్యుండంచు నిన్ నిందసే
సిన, చైద్యుఁ శిశుపాలు మించి శిరమున్
ఛేదించి చక్రమ్మునన్
జననాథుండిడు పూజలందితివిఁ
కృష్ణా! వాసుదేవప్రభూ. 92

PDF Compressor Pro



మ॥ నిను మున్ బాండవ పక్షపాతియని
వింటిన్ గల్లకాదద్ది ని
న్ననయమ్ముఁన్ దమ దైవ మీవెయని,
నిద్రాహార శయ్యాదులం
దును భావించెడి వారి దిక్కగుట
తెందున్ నైజమా, గొల్తు నిన్
ఘన దుర్యోధన రాట్ కులాంతకుని
కృష్ణా! వాసుదేవప్రభూ. 93

మ॥ ఐదురాకూర వర ప్రదాన నిపుణా!
వేదాంత వేద్యా! రమా
స్పద! నీలాభ్రశరీర! వేణుముదితా!
బ్రహ్మార్చితా! వల్లవీ
వదనాంభోరుహ చంచరీక! కరుణా
వారాశి! భక్తప్రియా!
యదువీరా! యమునా విహార! హరి!
కృష్ణా! వాసుదేవప్రభూ. 94

మ॥ "ఇఁక నీవైన నను, నా నిజంబెఱుఁగరాదే!
యమ్మ! మన్నెమి, యూ
రక భక్షింతునా! కాంచవే ముఖము,
నాఘ్రాణింపవే!" యంచు నిం
చుక నోర్విప్ప బయల్పడెఁ జగము
లచ్చో విశ్వరూప ప్రద
ర్శకు నిన్గన్న యశోద భాగ్యవతి,
కృష్ణా! వాసుదేవప్రభూ. 95

మ॥ నిను వర్ణింపఁగఁ జేతఁగాదనుట,
సందేహమ్మగా, దౌను, గాం
చ నవాఙ్మానస గోచరుండును మహా
సత్వంబవున్, సత్యవా
క్కును, సత్యంబును, నీవటంచు,
శ్రతులుద్ఘోషించుటం జేసి, నా
యన! పల్కింపవె, సత్యవాక్కులను,
గృష్ణా! వాసుదేవప్రభూ. 96

మ॥ స్తవనీయమ్మది నీ మహామహిమ
నీ సంకల్ప మాత్రంబునన్
భువనంబుల్ గలుగున్ వెలుంగు లయమున్
బొందుర్ విచిత్రంబుగా
భవపాథోనిధి దాఁటఁజేయుమిఁక
దేవా ! సత్యసంకల్ప యుం
డవు, చేయూఁత నొసంగవే ! కరుణఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 97

మ॥ నగలుర్ నాణెము లెన్నియేని నిడఁగానో
సత్యభామారతా!
మగువల్ గోరఁగ నాథు, లిద్ది సహజంబౌ
నాలు తానొడ్ల క
మ్మగఁ బోఁబాల్పడు భర్తలుం గలరె !
యీ మర్యాద లెంతే కనం
దగునే! నీయెడఁగాక చిత్రమిది!
కృష్ణా! వాసుదేవప్రభూ. 98

మ॥ వర యోగీశ్వరుడైన కృష్ణుడేఁట
సంవాసమ్ముఁ జేయుఁ ధను
ర్ధరుఁడై పార్థుఁడేటఁ వసించునో
పవిత్రక్షేత్రమా నద్ది తా
సిరి కావాసమునై సదా విజయలక్ష్మీ
వాసమై మోక్షసుం
దర లక్ష్మీయుతమా జయా! విజయ 99
కృష్ణా! వాసుదేవప్రభూ.

మ॥ చెలియల్ మీకు సుభద్ర, యెన్న బలుఁడున్
జేదోడు వాదోడునై
చెలువొప్పారెడు మీకుటుంబమిడు
నాశీర్వాదముల్ మీకుఁ జిం
తల పోఁద్రోచి శుభమ్ము లిచ్చెడు
సుభద్రాపూర్వజా భక్తి సం
జలిఁగావించెద భద్రముల్ గలుగఁ 100
గృష్ణా! వాసుదేవప్రభూ.

PDF Compressor Pro



మ॥ ఒకచోటన్ వసియుంచి వేఱొకట
 లేకున్నావె! యుందందు బా
యక కాలత్రయమూర్తియౌ సకల
 భూతాంత ర్బహిర్వ్యాపి రూ
పకు, నిన్ విష్ణుఁడటంచుఁ బిల్తు రటు లో
 భావింపఁగా నెంతు మా
నక నీరూపమె చూపుమంతటను
 కృష్ణా! వాసుదేవప్రభూ. 101

మ॥ ఒక పార్థుండన నేల! కౌరవమహా
 యుద్ధంబునన్ భీష్మధా
టికి వెన్నీయనివారు లే రటు కిరీటిన్
 బ్రోచు, నీచేత మా
నక, చక్రంబు ధరింపఁజేసె నతఁడన్నా
 భీష్మ ముక్తిప్రదా
యక! భక్తోద్ధరణైక తత్పరుఁడ!
 కృష్ణా! వాసుదేవప్రభూ. 102

PDF Compressor Pro



మ॥ కరుణామూర్తులు, సర్వలోకహిత రక్షా
దక్షు లస్మద్గురుల్
గురువే దైవము దైవమే గురువు, త్రైలోక్య
ప్రపూజ్యుల్ జగ
ద్గురు పాదాబ్జములన్, సదా మది స్మరింతున్,
శాంతిఁజేకూర్చి, దు
స్తరసంసారము నీదఁజేయఁగదె
కృష్ణా! వాసుదేవప్రభూ. 103

మ॥ ఏధర్మంబుల నేర, శాస్త్రమనఁగా నేమో
యెఱుంగన్- నినున్
శోధింపఁగల శక్తిలేదు, పదదాసుండన్,
సమస్తంబు నీ
స్వాధీనంబు; యనాథనాథ, యదునాథా!
శ్రీజగన్నాథ! శ్రీ
నాథా! నాథ! దయానిధీ! వరద!
కృష్ణా! వాసుదేవప్రభూ. 104

మ॥ అమితానందము గొల్పఁగా మునుపు,
బృందారణ్య దేశంబునన్
దమి గోపాలురు, గోవులన్ గలసి చెంతన్
నిల్వఁగా వేణునా
దము పల్కించు విశారదుండవట
నాద బ్రహ్మ వీవాదు, పు
ణ్యముగల్గున్ బలికింపు మొక్కపరి
కృష్ణా! వాసుదేవప్రభూ. 105

మ॥ గముతై గోవులు గోపకుల్ భయపడన్
గాల్ద్రివ్వుచుఁ నేలవా
లముఁ బైకెత్తుచు అంకె వేచుచు
మహోల్లాసంబునన్ హెచ్చి, కృ
త్రిమబుద్ధిఁ వృషభాసురుండు దరియన్
శృంగమ్ములన్ బట్టి ధ్వం
సముఁగావించినమేటి నేర్పరివి
కృష్ణా! వాసుదేవప్రభూ! 106

PDF Compressor Pro



మ॥ మును బాణాసురు మందిరమ్మున నుషాపుత్రిన్
భగవత్పౌత్రుఁడౌ
ననిరుద్ధుండు కరంచెనంచు పటు
రోషావేశుఁడై, రక్కసుం
డనిలో వాకిటబంటు రుద్రుఁడును,
దోర్దండా విరిగింపవే!
యనఘా! బాణకరాంతకా! వరద!
కృష్ణా! వాసుదేవప్రభూ! 107

మ॥ తనువుల్ రాజ్యము లస్థిరంబు లనుచున్
ధర్మంబె తాశాశ్వతం
బని కష్టంబుల కోర్చియైన, నిజరాజ్యశ్రీలు
దూరమ్ములై
చనినన్ నీదయచే యుధిష్ఠరప్రతిష్ఠాతా!
ధరన్ ధర్మనం
దను, ధర్మంబున నిల్పఁజేసితివి
కృష్ణా! వాసుదేవప్రభూ! 108

PDF Compressor Pro



మ॥ "అకటా! యియ్యది భూరిభూధరము
నా ప్రారబ్ధమేమో, యిదే
శకటంబొక్కటి దొర్లి మీఁదఁజనె
సంసారమ్ము గాఁబోలు, నే
నిఁక నేమైన స్మరింతు నిన్నె "యనఁదండ్రీ!
బర్హిబర్హావతం
సక! దాఁటించితి, పెద్ద స్వప్నమొకో!
కృష్ణా! వాసుదేవప్రభూ. 109

మ॥ నరుసారథ్యముఁ బూనుటచ్చెరువె?
నానాజంగమ స్థావరాం
తర బాహ్యస్థిత, సర్వభూతముల
కాధారంబ వౌదీవు, స
త్కరుణావారిధి, పార్థసారథీ!
జగత్కల్యాణపుం బెన్నిధీ!
యరిషడ్వర్గ మడంచు పుణ్యనిధి!
కృష్ణా! వాసుదేవప్రభూ. 110

PDF Compressor Pro



మ॥ యుక్తాయుక్త విచారశూన్యత, మహో
ద్యోగం బటంచున్ ఘనా
సక్తిన్ మున్గుచుఁ దేలుచుంటిమిదె,
సంసారాంబుధిన్, వ్యక్త మ
వ్యక్తంబున్ మఱి పూరుషప్రకృతి
రూపం బీవనన్ వింటి, స
వ్యక్తుండన్, మఱిదెల్పు వ్యక్తమెదో!
కృష్ణా! వాసుదేవప్రభూ, 111

మ॥ నరునిం దోడ్కొని, నిల్పితా యుభయసేనా
మధ్యమందీవు, సం
గర కౌతూహల మానసుల్
గురువులున్ జ్ఞాతుల్ సుహృద్బంధులున్
దరియన్ శంకిలు పార్థుఁ ద్రిప్పితివి,
గీతాశాస్త్రముఁ జెప్పిఁ మున్
వర గీతామృతవారిధీ! వరద!
కృష్ణా! వాసుదేవప్రభూ. 112

PDF Compressor Pro



మ॥ అతిలావణ్యము గుల్కు మోముపయి,
వ్రేలాడన్ గురుల్ కేల, సై
కతభూమిన్ జరియించు పింఛధరునిన్
కాళీయ దివ్య త్ఫణా
స్థిత మాణిక్య మరీచి మండిత పద
శ్రీ గ్రాలు, గోపాలు, సం
తత మానంద మొసంగఁగొల్తు నినుఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 113

PDF Compressor Pro



మ॥ దర హాసోజ్జ్వలవక్త్రి, పండిన యశోదా
భాగ్యమున్, గోపసుం
దరు లార్జించిన నోముపంట, సుర
బృంద ప్రార్థిత స్వర్గమం
దిరముల్, యోగి హృదబ్జ భృంగమును.
దంఁడ్రీ! నీవె, గోవింద సుం
దర! దామోదర! మాధవా! వరద!
కృష్ణా! వాసుదేవప్రభూ. 114

మ॥ పశువాంఛల్ జను నింద్రియమ్ముల, మరల్పన్
జాలకే, వానికిన్
పశులై, స్వల్పసుఖమ్ము, శాశ్వతముగా,
భావించి కీర్తింపఁగా
యశమో, స్వర్గమొ, యజ్ఞభోక్త వని
నీ కర్పింతు సర్వమ్ము, ని
త్య శుభంబిచ్చెదు, నీపదమ్ము గనఁ
గృష్ణా ! వాసుదేవప్రభూ. 115

PDF Compressor Pro



మ॥ అవతారంబులు పెక్కు దాల్చితివి
ముఖ్యంబైన కృష్ణావతా
ర విశేషమ్ము లనంతముల్, కడువిచిత్రంబుల్,
భవల్లీల లె
న్ని విచారించిన, శిష్టరక్షణమె
కాన్పించుఁ సదా దానవేం
ద్ర వినాశ మ్మనుషంగ సిద్ధమది,
కృష్ణా ! వాసుదేవప్రభూ. 116

మ॥ వర నారాయణ మంత్ర రాజమిది,
యావాగ్వలికిఁ నాలుగ
క్షర సత్పల్లవముల్ జనించె, ఫలముల్
గ్రాలెఁ వెసఁ నాల్గు స
త్పురుషార్థంబులుఁ వీనికై గద !
మహాత్ముల్ కోరుటల్ నిన్ను, సం
స్మరియింతున్ భవదీయ నామమది,
కృష్ణా ! వాసుదేవప్రభూ. 117

PDF Compressor Pro



మ॥ వరయోగీంద్రులు, బ్రహ్మవంచును,
పరబ్రహ్మంబ వంచున్, నిరం
తరముఁ గంద్రఁట, యోగనిష్ఠను, యదార్థం
బెట్టిదో, యద్ది స
త్కరుణన్, నీవె స్ఫురింపఁ జేయవలె
నాతండ్రీ, మఱింకెన్ని వ
త్సరముల్ జన్మము లేగిన న్నదికిఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 118

మ॥ అనయం బెచ్చుట నాదుభక్తునకు నే
యాపత్తు వాటిల్లినన్
జని వారించి, కృతార్థుఁజేయుటకునై,
సంసిద్ధుఁడ న్నేనటం
చను పల్కుల్ వృధ సేయకయ్య, యిఁక
నాయందున్ హరీ, పన్నగా
శనవాహా! ధృతశంఖ చక్రహారి!
కృష్ణా! వాసుదేవప్రభూ. 119

PDF Compressor Pro



మ॥ కైవల్య ప్రదమైన నీచరణయుగ్మం
బాశ్రయింపంగ నా
రీవస్త్రమ్ము లొసంగ వింతయె!
జలక్రీడాసమాసక్త గో
పీవస్త్రాపహరా, సమస్తము సమర్పింపంగ
నవ్వారి తో
డై వర్తింతు భవత్కృపామృతము
కృష్ణా! వాసుదేవప్రభూ. 120

మ॥ అతిమాధుర్య ధురీణమైన భవదీ
యానంత నామాప్తిచే
నతిదూరంబగు క్షుత్పిపాసలవి పుణ్యశ్లోక
వాగ్వైభవో
న్నతి చేకూర సుఖింపఁగల్గెడి మహో
నందమ్ము లొసఁగన్ బృహ
స్పతి వాణీ ఫణి నుత్య, సచ్చరిత
కృష్ణా! వాసుదేవప్రభూ. 121

PDF Compressor Pro



మ॥ పతితుల్ బావనుఁ జేయు జాహ్నవి భవ
త్పాదాబ్జ సంభూతమై
పతితోద్ధారక నిల్ గసన్ దొలుతనీ
పాదాబ్జమున్ జేరి సం
స్తుతి సేయంగఁ బవిత్రుఁజేసె దపవిత్రుల్
దివ్యరూపా! మహా
స్నాత సౌఖ్యప్రద! తీర్థపాద! యదు
కృష్ణా! వాసుదేవప్రభూ. 122

మ॥ కలుగుల్ సంపదలెల్ల నీకరుణగల్గల్
సర్వముల్ నాది నా
వలనల్ జేకుఱె నంచుఁ గ్రమ్మెడి యహంకార
మ్మడంపందగున్
దెలుపంగాఁదగు నీవు నేనెవరో తండ్రీ!
వేదవేద్యా సుని
శ్చల విజ్ఞానమొసంగి ప్రోవఁదగుఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 123

PDF Compressor Pro


మ॥ కరిరక్షించి యహల్య నేలి నరునిఁ
గాపాడి ప్రహ్లాదునిన్
గరుణంబ్రోచి విభీషణుం గని కటాక్ష
శ్రీల నింకెందఱెం
దర రక్షించితివో దయానిధి
భవత్సామర్థ్యముఁ వింటి నే
శరణంటిన్ హరి! దాసదాసుఁడను
గృష్ణా! వాసుదేవప్రభూ. 124

మ॥ అనఘా! సర్వజగత్స్వరూపుఁడని నిన్నా
సర్వదేవాత్మకుం
డని తేజోమయమూర్తియం చనిరి కాదా!
సర్వతీర్థాత్మకా
యనుమానం బిఁక నేల సర్వమును నీ
యానందరూపమ్మె వం
దనముల్ సేసెద నాత్మశుద్ధికయి
కృష్ణా! వాసుదేవ ప్రభూ. 125

మ॥ శనియంచున్ బుధుడంచుఁ గేతువనుచున్
జంద్రుం డటంచున్ గుజుం
డనుచున్ రాహువటంచు శుక్రుడనటం
చాదిత్యుఁ డంచున్ గురుం
డనుచున్ భేదము మోదమున్ గనుదు
రీయోగాములున్ నీవె నా
యన! సర్వగ్రహరూప! నిన్ దలఁతుఁ
గృష్ణా! వాసుదేవప్రభూ. 126

మ॥ గ్రహచారమ్ము దలంచి కాఁగలుగు కార్యం
బూహింపం దెచ్చి, యీ
గ్రహరూపంబగు నిన్ను లోఁదెలియ నేరన్
లేమయో, నీయను
గ్రహమున్నన్ గ్రహదోషముల్ దొలఁగి
భద్రంబబ్బు నట్లౌట బ్ర
త్యహమున్ గొల్చెద, నిన్నుఁ దృష్టిగాని,
కృష్ణా! వాసుదేవప్రభూ॥ 127

PDF Compressor Pro



మ॥ పరుఁడై, యీశ్వరుఁడై పరాత్పరుఁడు నై,
బాధ్యుండునై సర్వజ్ఞీ
పరమేశుండగు నాత్మయై, పర పర
బ్రహ్మంబునై, సాక్షియై
కరుణన్, దల్లియు దండ్రియున్, గురువునై
కల్యాణమున్ గూర్చునీ
చరణాబ్జంబుల వ్రాలి మ్రొక్కెదను,
కృష్ణా! వాసుదేవప్రభూ॥ 128

మ॥ శతకం బైనది నేఁటికిన్ దమ కటాక్ష శ్రీ
ప్రసారింప, ది
వ్యతరంబౌ తమ నామమున్ శతమునుం,
బై నెన్మిదిం గూర్చి, చే
సితి పూదండగ వీరరాఘవుఁడ
నాచేపూజగాఁ గొన్న యీ
శతకమ్మున్ దయ స్వీకరింపఁగదె
కృష్ణా! వాసుదేవప్రభూ॥ 129

సంపూర్ణమ్,

శ్రీకృష్ణ పరబ్రహ్మార్పణమస్తు.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

PDF Compressor Pro

# శ్రీ కృష్ణాష్టకమ్

వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనం
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుం ||౧||
అతసీ పుష్పసంకాశం హారనూపుర శోభితం
రత్నకంకణ కేయూరం కృష్ణం వందే జగద్గురుం ||౨||
కుటిలాలక సంయుక్తం పూర్ణచంద్ర నిభాననం
విలసత్కుండలధరం కృష్ణం వందే జగద్గురుం ||3||
మందార గంధ సంయుక్తం చారుహాసం చతుర్భుజం
బర్హి పింఛావచూడాంగం, కృష్ణం వందే జగద్గురుం ||౪||
ఉత్ఫుల్ల పద్మపత్రాక్షం నీలజీమూత సన్నిభం
యాదవానాం శిరోరత్నం కృష్ణం వందే జగద్గురుం ||౫||
రుక్మిణీ కేళి సంయుక్తం పీతాంబర సుశోభితం
అవాప్త తులసీగంధం కృష్ణం వందే జగద్గురుం ||౬||
గోపికానాం కుచద్వంద్వ కుంకుమాంకిత వక్షసం
శ్రీనికేతం మహేష్వాసం కృష్ణం వందే జగద్గురుం ||౭||
శ్రీవత్సాంకం మహోరస్కం వనమాలా విరాజితం
శంఖచక్ర ధరం దేవం కృష్ణం వందే జగద్గురుం ||౮||
కృష్ణాష్టక మిదంపుణ్యం ప్రాతరుత్థాయ యఃపఠేత్
కోటిజన్మ కృతంపాపం స్మరణేన వినశ్యతి. ||౯||

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

PDF Compressor Pro



# శ్రీ కృష్ణాష్టోత్తర శతనామ స్తోత్రమ్

శ్రీకృష్ణః కమలానాథో వాసుదేవస్సనాతనః
వసుదేవాత్మజః పుణ్యో లీలామానుషవిగ్రహః. ౧
శ్రీవత్సకౌస్తుభధరో యశోదావత్సలో హరిః
చతుర్భుజాత్త చక్రాసి గదా శంఖాద్యుదాయుధః. ౨
దేవకీనందన శ్రీశో నందగోప ప్రియాత్మజః
యమునావేగ సంహారీ బలభద్ర ప్రియానుజః. ౩
పూతనా జీవితహర శ్శకటాసుర భంజనః
నందవ్రజ జనానందీ సచ్చిదానంద విగ్రహః. ౪
నవనీత విలిప్తాంగో నవనీత నటోఽనఘః
నవనీత నవాహారో ముచుకుంద ప్రసాదకః ౫

PDF Compressor Pro



షోడశ స్త్రీ సహస్రేశ స్త్రిభంగీ మధురాకృతిః
శుకవా గమృతాబ్ధీందు ర్గోవిందో యోగినాం పతిః. ౬
వత్సవాట చరోఽనన్తో ధేనుకాసుర భంజనః
తృణీకృత తృణావర్తో యమళార్జున భంజనః. ౭
ఉత్తాల తాలభేత్తాచ తమాల శ్యామలా కృతిః
గోపగోపీశ్వరో యోగీ కోటిసూర్య సమప్రభః. ౮
ఇలాపతిః పరంజ్యోతి ర్యాదవేంద్రో యదూద్వహః
వనమాలీ పీతవాసాః పారిజాతాప హారకః. ౯
గోవర్ధ నాచలోద్ధర్తా గోపాల స్సర్వపాలకః
అజో నిరంజనః కామజనకః కంజలోచన. ౧౦
మధుహా మధురానాథో ద్వారకా నాయకో బలీ
బృందావనాంత సంచారీ తులసీ దామ భూషణః. ౧౧
శ్యమంతక మణేర్హర్తా నరనారాయణాత్మకః
కుబ్జాఽకృష్టాంబర ధరో మాయీ పరమ పూరుషః. ౧౨
ముష్టికాసూర చాణూరమల్ల యుద్ధ విశారదః
సంసార వైరీ కంసారి ర్మురారి ర్నరకాంతకః. ౧౩
అనాది బ్రహ్మచారీచ కృష్ణా వ్యసన కర్శకః
శిశుపాల శిరచ్ఛేత్తా దుర్యోధన కులాంతకః. ౧౪
విదురాఽక్రూర వరదో విశ్వరూప ప్రదర్శకః
సత్యవాక్సత్య సంకల్ప స్సత్యభామారతో జయీ. ౧౫
సుభద్రా పూర్వజో విష్ణు ర్భీష్మముక్తి ప్రదాయకః

PDF Compressor Pro



జగద్గురు ర్జగన్నాథో వేణునాద విశారదః. ౧౬
వృషభాసుర విధ్వంసీ బాణాసుర కరాంతకః
యుధిష్ఠిర ప్రతిష్ఠాతా బర్హి బర్హావతంసకః. ౧౭
పార్థసారథి రవ్యక్తో గీతామృత మహోదధిః
కాళీయ ఫణిమాణిక్య రంజిత శ్రీపదాంబుజః. ౧౮
దామోదరో యజ్ఞభోక్తా దానవేంద్ర వినాశకః
నారాయణః పరబ్రహ్మ పన్నగాశన వాహనః. ౧౯
జలక్రీడా సమాసక్త గోపీ వస్త్రాపహారకః
పుణ్యశ్లోక స్తీర్థపాదో వేదవేద్యో దయానిధిః. ౨౦
సర్వతీర్థాత్మక స్సర్వగ్రహరూపీ పరాత్పరః
ఏవం శ్రీకృష్ణ దేవస్య నామ్నా మష్టోత్తరం శతం. ౨౧
కృష్ణనామామృతం నామ పరమానంద కారకం
అత్యుపద్రవ దోషఘ్నం పరమాయుష్య వర్ధనమ్.

— సంపూర్ణము —

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

PDF Compressor Pro

# శ్రీకృష్ణాష్టోత్తర శతనామావళి

1 శ్రీకృష్ణాయ నమః
2 కమలానాథాయ నమః
3 వాసుదేవాయ నమః
4 సనాతనాయ నమః
5 వసుదేవాత్మజాయ నమః
6 పుణ్యాయ నమః
7 లీలా మానుష విగ్రహాయ నమః
8 శ్రీవత్స కౌస్తుభ ధరాయ నమః
9 యశోదా వత్సలాయ నమః
10 హరయే నమః
11 చతుర్భుజాత్త చక్రాబ్జ గదా
శంఖా ద్యాయుధాయ నమః
12 దేవకీ నందనాయ నమః
13 శ్రీశాయ నమః
14 నందగోప ప్రియాత్మజాయ నమః
15 యమునా వేగ సంహారిణే ,,
16 బలభద్ర ప్రియానుజాయ ,,
17 పూతనా జీవిత హరాయ నమః
18 శకటాసుర భంజనాయ నమః
19 నందవ్రజ జనానందినే నమః
20 సచ్చిదానంద విగ్రహాయ నమః
21 నవనీత విలిప్తాంగాయ నమః
22 నవనీత నటాయ నమః
23 అనఘాయ నమః
24 నవనీత నవాహారాయ నమః
25 ముచుకుంద ప్రసాదకాయ నమః
26 షోడశ స్త్రీసహస్రేశాయ నమః
27 త్రిభంగినే నమః
28 మధురాకృతయే నమః
29 శుకవాగమృతాబ్ధీందవే నమః
30 గోవిందాయ నమః
31 యోగినాం పతయే నమః
32 వత్సవాట చరాయ నమః
33 అనంతాయ నమః
34 ధేనుకాసుర భంజనాయ నమః
35 తృణీకృత తృణావర్తాయ ,,
36 యమలార్జున భంజనాయ నమః
37 ఉత్తాల తాల భేత్రే నమః
38 తమాల శ్యామలాకృత యే నమః
39 గోప గోపీశ్వరాయ నమః
40 యోగినే నమః
41 కోటిసూర్య సమప్రభాయ నమః
42 ఇలా పతయే నమః
43 పరం జ్యోతిషే నమః
44 యాదవేంద్రాయ నమః
45 యదూద్వహాయ నమః
46 వనమాలినే నమః
47 పీత వాససే నమః
48 పారిజాతాప హారకాయ నమః
49 గోవర్ధనాచలోద్ధర్త్రే నమః
50 గోపాలాయ నమః
51 సర్వ పాలకాయ నమః
52 అజాయ నమః
53 నిరంజనాయ నమః
54 కామ జనకాయ నమః
55 కంజ లోచనాయ నమః

PDF Compressor Pro


56 మధుఘ్నాయనమః
57 మధురా నాథాయనమః
58 ద్వారకా నాయకాయనమః
59 బలినేనమః
60 బృందావనాంత సంచారిణేనమః
61 తులసీదాసు భూషణాయనమః
62 శ్యమంతక మణేర్హర్త్రేనమః
63 నర నారాయణాకృతయేనమః
64 కుబ్జాకృష్టాంబరధరాయనమః
65 మాయినేనమః
66 పరమ పురుషాయనమః
67 ముష్టికాసుర చాణూర మల్ల
యుద్ధ విశారదాయనమః
68 సంసార వైరిణేనమః
69 కంసారయేనమః
70 మురారయేనమః
71 నరకాంతకాయనమః
72 అనాది బ్రహ్మచారిణేనమః
73 కృష్ణా వ్యసన కర్షకాయనమః
74 శిశుపాల శిరశ్ఛేత్రేనమః
75 దుర్యోధన కులాంతకాయనమః
76 విదురాక్రూర వరదాయనమః
77 విశ్వ రూప ప్రదర్శకాయనమః
78 సత్యవాచేనమః
79 సత్యసంకల్పాయనమః
80 సత్యభామా రతాయనమః
81 జయినేనమః
82 సుభద్రా పూర్వజాయనమః
83 విష్ణవేనమః
84 భీష్మముక్తి ప్రదాయకాయనమః
85 జగద్గురవేనమః
86 జగన్నాథాయనమః
87 వేణునాద విశారదాయనమః
88 వృషభాసుర విధ్వంసినేనమః
89 బాణాసుర కరాంతకాయనమః
90 యుధిష్ఠిర ప్రతిష్ఠాత్రేయనమః
91 బర్హిబర్హావతంసకాయనమః
92 పార్థ సారధయేనమః
93 అవ్యక్తాయనమః
94 గీతామృత మహోదధయేనమః
95 కాళీయ ఫణిమాణిక్య మండిత
శ్రీ పదాంబుజాయనమః
96 దామోదరాయనమః
97 యజ్ఞ భోక్త్రేనమః
98 దానవేంద్ర వినాశకాయనమః
99 నారాయణాయనమః
100 పరబ్రహ్మణేనమః
101 పన్నగాశన వాహనాయనమః
102 జలక్రీడా సమాసక్త గోపీ
వస్త్రాపహారకాయనమః
103 పుణ్యశ్లోకాయనమః
104 తీర్థపాదాయనమః
105 వేద వేద్యాయనమః
106 దయానిధయేనమః
107 సర్వ తీర్థాత్మకాయనమః
108 సర్వగ్రహ రూపిణేనమః
109 పరాత్పరాయనమః

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

PDF Compressor Pro



# శ్రీ వాసుదేవ నామశతకము-సవరణ పట్టిక

| పుట- | పంక్తి- | తప్పు- | ఒప్పు |
|---|---|---|---|
| 5 | 16 | పతమె | వతమె |
| 10- | 2 | లకు, గార్య- | లకుఁగార్య |
| 29- | 14 | పర్ణింపంగ | వర్ణింపంగ |
| 32- | 7 | యోగేంద్రులు | యోగీంద్రులు |
| 40- | 1 | వాసుదేసుదేవ | వాసుదేవ |
| 52- | 11 | ము-సురు- | మురాసురు |
| 53- | 1 | సత్యి | సత్యై |
| 54- | 7 | కర్మ | కర్ష |
| 60- | 5 | లన్ | లన్ |
| 73- | 11 | నామమున్ | నామముల్ |
| 73- | 17 | ర్టమ్ | ర్ణమ్ |
| 1 అనుబంధము | 2 పు 17 | కృపా | కృష్ణా |
| 2 | 2 | 6 తులసీదాసు | తులసీదాము |

PDF Compressor Pro

# శ్రీ ముకుందమాల

(ఈ కవిచే వ్రాయబడినది)

శ్రీ మహాభక్తావతంసులగు శ్రీ కులశేఖరాళ్వారు లచే వ్రాయబడిన సంస్కృత శ్లోకముల కిది యథామూలకమైన పద్యానువాదము. పాఠకుల సౌకర్యమునకై మూల శ్లోకములు తాత్పర్య సహితములుగా నిందు చేర్చబడినవి. మామూలుగా ప్రచారములో నున్న నలుబది శ్లోకములే కాక, దక్షిణోత్తర దేశములందున్న ప్రతులలో ప్రక్షిప్తములుగా బరిగణింపబడుచున్న షుమారిరువది శ్లోకములు కూడ ననువదింప బడినవి. ముముక్షువుల కిది నిరంతర స్మరణీయము.

## బుధజనాభిప్రాయములు

"ముకుందమాల" దీనిని జాలమంది తెనుగున ననువదించిరి. ఆ యనువాదకులలో శ్రీ గురుజాడ వీరరాఘవశర్మ గారొకరు. వీరి యనువాదము చాల భాగము నేను వింటిని. నిర్దుష్టముగను, ప్రసాద గుణోపేతముగను, ధారాళముగను, మూలానుసరణముగను, నున్న దనుటకు సందియము లేదు.

ఇది సూత్రప్రాయమగు నా యభిప్రాయము.

(Sd) చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి

శతావధాని.

PDF Compressor Pro

(శ్రీ ము కుంద మా ల)

"..... పరమ భాగవతోత్తములగు కులశేఖరు లెట్లు నిస్స్వార్థముగా సకల చేతనోజ్జీవమునకై గీర్వాణభాష యందీ స్తోత్రమును రచించిరో, పరమభక్తాగ్రగణ్యులగు శ్రీ గురుజాడ వీరరాఘవశర్మగారును అట్లే సంసారార్ణవ పతితులైన యస్మదాదులు గూడ సుఖముగాఁ దరించు నట్లీ యాంధ్రీకరణమును గావించి యున్నవారని నా యభిప్రాయము.

ఆంధ్రీకరణము మృదు మధుర పద భూయిష్టమై గంభీరార్థ గర్భితమై మూలగ్రంథమునకు ఛాయవలె నొప్పుచు నిర్దోషమును, నిఖిల గుణసంపన్నమునై "మూల గ్రంథమునందలి సర్వవిశేషములను వీరు బహు శ్రద్ధావిశ్వాసములతోఁ బరిశోధించి గ్రహించి యున్నవా రని నిరూపించుచున్న యది:..................."

శతావధాని సంపన్నుడుంబ సింగరాచార్యులు.

---

వలయువారు :—

యం. శేషాచలం అండ్ కో., బుక్ సెల్లర్సు

మచిలీపట్టణము.

వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు

బ్రాంచి — బెజవాడ.

విలాసమునకు వ్రాయుఁడు.